RNI-TELTEL/2017/72695

7 డిసెంబర్ 2022

# శుభ తెలంగాణ

బుధవారం | మేడ్చల్

సంపుటి : 5, సంచిక :278

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

వెల: 4 రూ/.

Website: www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన రెబ్బెన సర్వేయర్



కొమురంభీం జిల్లాలో లంచం తీసుకుంటున్న ఓ సర్వేయర్ ను అవినీతి నిరోధక శాఖ ( ఏసీబీ) అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. రెబ్బెన మండలానికి చెందిన గుణవంతరావు అనే వ్యక్తి సర్వే పని కోసం తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నాడు. ఎన్ని రోజులైనా పనికాకపోవడంతో విసిగిపోయాడు. తాత్కాలిక ప్రాతిపదికన పనిచేస్తున్న గణపతి సర్వేయర్ లంచం ఇస్తే పని చేసి పెడతానని చెప్పడంతో బాధితుడు ఏసీబీ

వివరాలు 2లో..

## గుజరాత్‌లో ఎగ్జిట్ పోల్స్ అంచనాలు తారుమారవుతయ్



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** గుజరాత్ ఎగ్జిట్ పోల్స్‌పై ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ స్పందించారు. అయితే ఈ సర్వేలు పూర్తిగా తప్పని, ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని ఫైర్ అయ్యారు. ఫలితాలు సానుకూలంగా ఉన్నాయని, ఎగ్జిట్ పోల్స్ అంచనాలు తప్పని ప్రజలు

-మిగతా 2లో

## రేవంత్ రెడ్డి కలెక్టరేట్ ముట్టడి ఉద్రిక్తం..

- ధరణి యాప్ అరాచకాలతో ప్రజలు విసిగిపోయారన్న రేవంత్
- కాంగ్రెస్ పిలుపుతో కలెక్టరేట్ల ముందు రణ నినాదం చేశారని ట్వీట్
- ఇదే ఉత్సాహంతో ఇకపై కూడా పోరాడాలని కోరిన పీసీసీ అధ్యక్షుడు

-మిగతా 2లో



## తెలంగాణకు మరో భారీ ప్రాజెక్ట్..

### క్యాపిటల్యాండ్ రూ. 6,200 కోట్ల పెట్టుబడి

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** తెలంగాణ రాష్ట్రానికి పె ట్టుబడుల ప్రవాహం కొనసాగుతూనే ఉం ది. ఇప్పటికే ప్రపంచ స్థాయి కంపెనీలు తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులు పె ట్టాయి. మొన్నటికి మొన్న అమరరాజా గ్రూప్ 9,500 కోట్ల పెట్టుబడులు పెట్టను న్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. పెట్టుబడితో పాటు 4,500 మందిక

-మిగతా 2లో




## నేడు జగిత్యాలకు సీఎం కేసీఆర్



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ముఖ్యమంత్రి కేసీఆర్ బుధవారం జగిత్యాల జిల్లాలో పర్యటించనున్నారు. జగిత్యాల పర్యటనలో భాగంగా టీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని, రూ. 49.20 కోట్లతో నిర్మించిన నూతన కలెక్టరేట్ భవనాన్ని కేసీఆర్ ప్రారంభించనున్నారు. అనంతరం రూ.119 కోట్ల అంచనాలతో 27 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించనున్న మెడికల్ కాలేజీ భవనం,

-మిగతా 2లో

# అంతర్జాతీయ సెక్స్ రాకెట్ గుట్టు రట్టు

### 14 వేల మంది అమ్మాయిలతో ఇంటర్నేషనల్ సెక్స్ రాకెట్... గుట్టురట్టు చేసిన సైబరాబాద్ పోలీసులు





**హైదరాబాద్(శుభ తెలంగాణ):** యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ భారీ సెక్స్ రాకెట్ ను ఛేదించిందని సైబరాబాద్ సీపీ స్టీఫెన్ రవీంద్ర తెలిపారు. 17 మందితో కూడిన సెక్స్ రాకెట్ ముఠాను అరెస్ట్ చేశామన్నారు. 15 సిటీల నుండి యువతులను రప్పించి సెక్స్ రాకెట్స్ నడుపుతున్నారని వెల్లడించారు. వెబ్ సైట్, వాట్సాప్ గ్రూప్స్, కాల్ సెంటర్లు, యాడ్స్ ద్వారా కస్టమర్లను ఆకర్షించి.. అమ్మాయిలను పంపిస్తున్నారని చెప్పారు. 39 కేసుల్లో నిందితుల ప్రమేయం ఉన్నట్లు తమ విచారణలో తేలిందన్నారు. 1419 మంది అమ్మాయిలు వ్యభిచార ముఠాలో చిక్కుకున్నట్లు గుర్తించామన్నారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలకు చెందిన అమ్మాయిలతో పాటు విదేశీ మహిళలతో సెక్స్ రాకెట్స్ నడుపుతున్నారని సైబరాబాద్ సీపీ స్టీఫెన్ రవీంద్ర వెల్లడించారు. సెక్స్ రాకెట్స్ తో పాటు డ్రగ్స్ కూడా సప్లై చేస్తూ కస్టమర్లకు ఎర

- అంతర్జాతీయ సెక్స్ రాకెట్ ను భగ్నం చేసిన పోలీసులు
- వ్యభిచారం కూపంలో 1,419 మంది అమ్మాయిలు
- ఒక్క హైదరాబాదులోనే 950 మంది అమ్మాయిలతో వ్యభిచారం
- 17 మందితో కూడిన ముఠా అరెస్ట్

-మిగతా 2లో



## వైద్యారోగ్యశాఖలో 1147 పోస్టులకు నోటిఫికేషన్




**హైదరాబాద్(శుభ తెలంగాణ):** రాష్ట్ర వైద్యారోగ్యశాఖలో 1147 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది. ఈమేరకు మెడికల్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ప్రకటన విడుదల చేసింది. మొత్తం 34 విభాగాల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు భర్తీ చేయనున్నారు. అర్హులైన వారు ఈనెల 20 నుంచి ఆన్‌లైన్‌లో

-మిగతా 2లో

## షర్మిలకు ప్రధాని మోదీ ఫోన్.. ఢిల్లీకి రావాలని పిలుపు!



- షర్మిలతో 10 నిమిషాలు మాట్లాడిన మోదీ
- టీఆర్ఎస్ దాడి నేపథ్యంలో షర్మిలకు పరామర్శ
- ధైర్యంగా ఉండాలన్న ప్రధాని

-మిగతా 2లో

## డేట్.. టైమ్ ఫిక్స్

### 11న ఇంట్లోనే విచారిస్తాం..కవితకు సీబీఐ రిప్లై

**ఈనెల 11న ఉదయం 11 గంటలకు మీ నివాసంలో స్టేట్‌మెంట్ తీసుకుంటాం**

**ఎమ్మెల్సీ కవిత లేఖకు మెయిల్ ద్వారా సీబీఐ రిపె**

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఎమ్మెల్సీ కవితకు సీబీఐ అధికారులు రిప్లై ఇచ్చారు. ఈనెల 11న (ఆదివారం) ఉదయం 11 గంటలకు హైదరాబాద్ లోని కవిత నివాసంలో విచారించనున్నారు. దీంతో 11న కవిత అందుబాటులో ఉండాలని ఈ మెయిల్ లో సమాచారం అందించారు. విచారణ కోసం ఈ నెల 11, 12, 14, 15వ తేదీల్లో తన నివాసంలో అందుబాటులో ఉంటానని.. అందులో అనువైన రోజున తనతో


-మిగతా 2లో




## రేపటి నుంచి ఫిజికల్ ఈవెంట్స్

- మొత్తం 11 ప్రాంతాల్లో నిర్వహణ
- పూర్తిగా సాంకేతికత వినియోగం
- ఏర్పాట్లు చేసిన టీఎస్ఎల్పీఆర్బీ

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ఎస్సై, కానిస్టేబుల్ అభ్యర్థులకు ఈ నెల 8 నుంచి దేహదారుఢ్య పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ మేరకు రాష్ట్ర స్థాయి పోలీస్ నియామక మండలి(టీఎస్ ఎల్పీఆర్బీ) అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ, వరంగల్, కరీంనగర్, ఖమ్మం, మహబూబ్‌నగర్, నల్లగొండ, సంగారెడ్డి, ఆదిలాబాద్, నిజామాబాద్‌తోపాటు ప్రయోగాత్మకంగా సిద్దిపేటలోనూ ఈ సారి దేహదారుఢ్య పరీక్షలు నిర్వహించనున్నారు. ఇప్పటికే ఫిజికల్ ఈవెంట్స్ నిర్వహణకు అవసరమైన బయోమెట్రిక్ పరికరాలు, డిజిటల్ హైట్ మీటర్లు, సీసీటీవీ కెమెరాలు, ఆర్ఎఫ్ఐడీ(రేడియో ఫ్రీక్వెన్సీ ఐడెంటిఫికేషన్) పరికరాలు సహా ఇతర అన్ని సాంకేతిక సామగ్రిని నిర్వహణ కేంద్రాలకు తరలించారు. దేహదారుఢ్య పరీక్షలకు సంబంధించిన ప్రతి దశనూ సీసీ కెమెరాలతో నమోదు చేస్తారు. షెడ్యూల్ ప్రకారం జనవరి మొదటివారంలో




-మిగతా 2లో

# డేట్.. టైమ్ ఫిక్స్

-మొదటి పేజి తరువాయి

సమావేశం కావచ్చని సీబీఐకి కవిత లేఖ రాసింది. ఈ నేపథ్యంలో లిక్కర్ స్కాం కేసులో విచారణ కోసం టీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితతో ఈ నెల 11న సమావేశం కావడానికి సీబీఐ అంగీకరించింది. లిక్కర్ స్కామ్‌లో ఢిల్లీ డిప్యూటీ సీఎం మనీశ్ సిసోడియా, మరికొందరిపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లో తన పేరు ఎక్కడా లేదని, మంగళవారం విచారణకు రావడం వీలుకాదని సీబీఐకి కవిత లేఖ రాశారు. సోమవారం ప్రగతి భవన్‌లో కేసీఆర్‌తో ఆమె భేటీ తర్వాత ఢిల్లీ సీబీఐ డీఐజీ రాఘవేంద్ర వస్తాకు లెటర్? పంపారు. ఈ కేసులో కంప్లైంట్ కాపీ, ఎఫ్ఐఆర్ ఇవ్వాలన్న తన విజ్ఞప్తికి సీబీఐ నుంచి ఈ%--%మెయిల్ అందిందని కవిత తెలిపారు. సీబీఐ వెబ్‌సైట్‌లో పొందుపరిచిన ఎఫ్ఐఆర్ కాపీని క్షుణ్ణంగా పరిశీలించానని, అందులో పేర్కొన్న నిందితుల జాబితాలో తన పేరు ఎక్కడా లేదని అన్నారు. తనకు సీఆర్పీసీ 160 కింద సీబీఐ పంపిన నోటీసులకు ఈ నెల 6న (మంగళవారం) తన నివాసంలో అందుబాటులో ఉంటానని ముందు వెల్లడించానని, అయితే.. ముందే ఖరారైన కార్యక్రమాల వల్ల 6న తాను సీబీఐ అధికారులను కలువలేకపోతున్నానని తెలిపారు. తాను చట్టాన్ని గౌరవించే వ్యక్తినని, సీబీఐ దర్యాప్తునకు పూర్తిగా సహకరిస్తానని ఆమె పేర్కొన్నారు. ఈ నెల 11, 12, 14, 15 తేదీల్లో ఏదో ఒక రోజు హైదరాబాద్‌లోని తన నివాసంలో వివరణ ఇచ్చేందుకు అందుబాటులో ఉంటానని సీబీఐకి లేఖలో తెలియజేశారు.

**వరుసగా మూడు రోజులు కేసీఆర్‌తో భేటీ**

ఢిల్లీ లిక్కర్ స్కాంకు సంబంధించి అమిత్ అరోరా రిమాండ్ రిపోర్టులో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పేరును ఈడీ పేర్కొన్న తర్వాత (ఈ నెల 3 నుంచి) నుంచి వరుసగా సోమవారం వరకు మూడు రోజులు ప్రగతి భవన్‌లో కవిత సీఎం కేసీఆర్‌తో సమావేశయ్యారు. వీరి భేటీలో న్యాయనిపుణులు పాల్గొన్నారు. లీగల్ ఎక్స్‌పర్ట్‌లు, కేసీఆర్ సూచనతోనే మంగళవారం కాకుండా మరో తేదీన విచారణకు రావాలని సీబీఐకి లేఖ రాశారు.

## గుజరాత్‌లో ఎగ్జిట్ పోల్స్ అంచనాలు తారుమారవుతయ్

-మొదటి పేజి తరువాయి

నిరూపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఫలితాలు వెల్లడయ్యాక ఈ విషయాలు అందరికీ అర్థమవుతాయని చెప్పారు. గుజరాత్?లో మొదటిసారి ఎన్నికల బరిలో నిలిచిన తమ పార్టీ 15 నుంచి 20శాతం ఓట్లు సాధించడం గొప్ప విషయమని కేజ్రీవాల్ అన్నారు. అదికూడా బీజేపీకి కంచుకోట వంటి రాష్ట్రంలో ఈ స్థాయిలో ఫలితాలు రాబట్టడం సాధారణ విషయం కాదని చెప్పారు. గుజరాత్?లో మళ్లీ బీజేపీనే అధికారంలోకి వస్తుందని ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి. కాంగ్రెస్ రెండో స్థానం, ఆమ్? ఆద్మీ పార్టీ మూడో ప్లేస్?కు పరిమితమవుతాయని తెలిపాయి. గుజరాత్?లో 182 అసెంబ్లీ స్థానాలు ఉండగా 100కుపైగా స్థానాల్లో గెలుస్తుందని ప్రకటించాయి. ఢిల్లీ మున్సిపల్? కార్పొరేషన్? ఎన్నికల్లో మాత్రం ఎగ్జిట్? పోల్స్? సర్వేలన్నీ ఆప్? వైపే మొగ్గు చూపాయి.ఎంసీడీలో మొత్తం 250 వార్డులు ఉండగా, కావాల్సిన మెజారిటీ 126. అయితే ఆప్ కు 145కు పైగానే సీట్లు వస్తాయని అన్ని సంస్థల ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి.

## షర్మిలకు ప్రధాని మోదీ ఫోన్.. ఢిల్లీకి రావాలని పిలుపు!

**హైదరాబాద్** : వైఎస్సార్టీపీ అధ్యక్షురాలు షర్మిలకు ప్రధాని మోదీ ఫోన్ చేశారు. దాదాపు 10 నిమిషాల పాటు ఆమెతో మాట్లాడినట్టు సమాచారం. ఇటీవల పాదయాత్ర సందర్భంగా షర్మిలపై టీఆర్ఎస్ శ్రేణులు దాడి చేసిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత ఈ ఘటనకు నిరసనగా ధ్వంసమైన తన కారులో ఆమె ప్రగతి భవన్ కు బయల్దేరగా... ఆమె కారులో ఉండగానే వాహనాన్ని అక్కడి నుంచి పోలీసులు తీసుకెళ్లిన విషయం కూడా విదితమే. ఈ నేపథ్యంలో, షర్మిలను ప్రధాని ఫోన్ ద్వారా పరామర్శించినట్టు తెలుస్తోంది. ధైర్యంగా ఉండాలని ఆయన చెప్పారు. ఢిల్లీకి రావాలని ఆమెకు సూచించారు. తనకు అండగా నిలిచి, పరామర్శించిన ప్రధానికి షర్మిల ధన్యవాదాలు తెలిపారు. ఢిల్లీకి వచ్చి కలుస్తానని చెప్పారు. ఏదేమైనప్పటికీ షర్మిలకు మోదీ ఫోన్ చేయడం ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.

## లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన రెబ్బెన సర్వేయర్

-మొదటి పేజి తరువాయి

అధికారులను ఆశ్రయించాడు. ఇవాళ మంగళవారం రూ.15వేలు లంచం డబ్బులు సర్వేయర్ గణపతికి ఇచ్చిన వెంటనే ఏసీబీ అధికారులు దాడి చేసి అదుపులోకి తీసుకున్నారు.
బాధితుడి నుంచి తీసుకున్న లంచం డబ్బు రూ.15 వేలు సీజ్ చేశారు.
కార్యాలయంతోపాటు సర్వేయర్ గణపతి ఇంట్లోనూ తనిఖీలు చేపట్టినట్లు సమాచారం.
తహసీల్దార్ కార్యాలయంలో రోజువారీ వేతన ఒప్పంద ప్రాతిపదికన సర్వేయర్ గా పనిచేస్తున్నట్లు గుర్తించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## అవినీతిలో తండ్రికి తగ్గ కూతురుగా కవితకు గుర్తింపు

**హైదరాబాద్** : లిక్కర్ స్కాంలో ఎమ్మెల్సీ కవితను కాపాడేందుకు సీఎం కేసీఆర్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఆరోపించారు. అవినీతిలో తండ్రికి తగ్గ కూతురుగా కవిత గుర్తింపు పొందారంటూ వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో విధ్వంసం సృష్టించేందుకు కేసీఆర్ ప్లాన్ చేస్తున్నారని.. రాష్ట్రంలో కల్వకుంట్ల రాజ్యాంగాన్ని తీసుకురావాలని చూస్తున్నారని మండిపడ్డారు. నిర్మల్ జిల్లా దిమ్మదుర్తిలో నిర్వహించిన అంబేద్కర్ వర్ధంతి సభలో ఆయన పాల్గొన్నారు. జీ20 సమావేశానికి సీఎం కేసీఆర్ వెళ్లకపోవడం సిగ్గుచేటన్నారు. ప్రధాని నరేంద్రమోడీ అంబేద్కర్ స్ఫూర్తితో దేశాన్ని శక్తివంతంగా మారుస్తున్నారని బండి సంజయ్ అన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే వారం రోజుల పాటు అంబేద్కర్ జయంతి ఉత్సవాలు నిర్వహిస్తామన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లే తాను ఎంపీ అయ్యానని చెప్పారు. మోడీ ప్రధాని అయ్యాకే పేదోళ్లకు న్యాయం జరుగుతోందని, 12 మంది ఎస్సీ ఎంపీలను కేంద్రమంత్రులు చేసిన ఘనత మోడీకే దక్కుతుందన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్నే మారుస్తాననడం కేసీఆర్ మూర?త్వానికి నిదర్శనమన్నారు.

## అంతర్జాతీయ సెక్స్ రాకెట్ గుట్టు రట్టు

-మొదటి పేజి తరువాయి

వేస్తున్నారని చెప్పారు. ఇప్పటికే సైబరాబాద్ లో ఐదు కేసులు నమోదు చేసి, విచారిస్తున్నామన్నారు. సరఫరాదారులు, బ్రోకర్ల ద్వారా బాధిత మహిళలను కస్టమర్లు దగ్గరకు పంపుతున్నారని చెప్పారు. విమానాల్లో కూడా అమ్మాయిలను ఇతర రాష్ట్రాల కస్టమర్ల దగ్గరకు పంపుతున్నట్లు తమ విచారణలో వెల్లడైందన్నారు. ఏపీ, తెలంగాణ, కర్ణాటక, ఢిల్లీ, ముంబై, కోల్ కత్తాకు చెందిన వారు బాధితులు ఉన్నారని చెప్పారు. బంగ్లాదేశ్, నేపాల్, రష్యాకు చెందిన అమ్మాయిలతో నూ సెక్స్ రాకెట్ దందా నడిపిస్తున్నారని చెప్పారు. వ్యభిచారం ద్వారా వచ్చిన డబ్బులో 30శాతం బాధిత యువతులకు, 35శాతం యాడ్స్, వెబ్ సైట్స్ కు మిగతా 35 శాతం నిర్వాహకులు తీసుకుంటారని సీపీ స్టీఫెన్ రవీంద్ర వెల్లడించారు. ఆర్నావ్ అనే వ్యక్తి కీలక నిందితుడని చెప్పారు. 915 మంది అమ్మాయిలను ముంబై, కోల్ కత్తా నుండి తీసుకొచ్చాడని చెప్పారు. 2019 నుండి సమీర్ అనే వ్యక్తి 850 మంది అమ్మాయిలను సరఫరా చేశాడని తెలిపారు. ఏపీలోని అనంతపురం, తెలంగాణలోని కరీంనగర్ నుండి సెక్స్ రాకెట్ నడుపుతున్నారని చెప్పారు. సైబరాబాద్, రాచకొండ, హైదరాబాద్ లో ఆర్నావ్ డ్రగ్స్, వ్యభిచార దందా నిర్వహిస్తున్నాడని వెల్లడించారు. 950 మంది అమ్మాయిలతో హైదరాబాద్ లో సెక్స్ రాకెట్ నడుపుతున్నాడని తెలిపారు. సోమాజిగూడలో కీలక నిందితుడు ఆర్నావ్ ను అరెస్ట్? చేశామని సీపీ స్టీఫెన్ రవీంద్ర వెల్లడించారు. ఆర్నావ్ ఉంటున్న ఇంట్లోనే డ్రగ్స్ ను సీజ్ చేశామన్నారు. సెక్స్ రాకెట్ ముఠా సభ్యులు వివిధ గ్రూపులుగా విడిపోయి దందా చేస్తున్నారని తెలిపారు. ఈ వ్యవహారంలో కొన్ని హోటల్స్ లో పని చేసే వాళ్ల కూడా ప్రమేయం ఉందని, వారిని కూడా అరెస్ట్ చేశామన్నారు. ఉద్యోగాలు లేని అమ్మాయిలను, పేదరికంలో ఉన్న యువతులను జాబ్స్ పేరుతో వ్యభిచారం చేయిస్తున్నారని తమ విచారనలో వెల్లడైందని చెప్పారు. నిందితులపై పీడీ యాక్ట్ నమోదు చేశామన్నారు.

## వైద్యారోగ్యశాఖలో 1147 పోస్టులకు నోటిఫికేషన్

-మొదటి పేజి తరువాయి

దరఖాస్తు చేసుకోవాలని బోర్డు సూచించింది. దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ జనవరి 5గా నిర్ణయించారు. మొత్తం 1147 పోస్టుల్లో అధికంగా అనస్థీషియాలో 155, జనరల్ సర్జరీలో 117, జనరల్ మెడిసిన్‌లో 111 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వైద్య, ఆరోగ్యశాఖలో ఉద్యోగాల వర్షం కురుస్తోందని ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు ట్వీట్ చేశారు.మెడికల్ ఎడ్యుకేషన్‌లో 1147 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి మెడికల్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు విడుదల చేసిందని తన ట్వీట్‌లో పేర్కొన్నారు.

## రేపటి నుంచి ఫిజికల్ ఈవెంట్స్

-మొదటి పేజి తరువాయి

ఫిజికల్ ఈవెంట్స్ ప్రక్రియ పూర్తవుతుందన్న భావనలో అధికారులు ఉన్నారు.

**అభ్యర్థులకు ఇవి తప్పనిసరి**

- అడ్మిట్‌కార్డు లేదా ఇంటిమేషన్ లెటర్ ఏ4 సైజ్‌లో పేజీకి రెండు వైపులా ప్రింట్ తీసుకొని రావాలి.
- పార్ట్‌-2 దరఖాస్తును ప్రింట్ అవుట్ తీసి దానిపై అభ్యర్థి సంతకం చేసి, వెంట తెచ్చుకోవాలి.
- కుల ధ్రువీకరణ పత్రం, ఎక్స్‌సర్వీస్‌మెన్ కోటా అభ్యర్థి అయితే సంబంధించిన ధ్రువీకరణ పత్రాల జీరాక్స్ కాపీపై సంతకం చేసి తీసుకురావాలి.
- ఎస్టీ అభ్యర్థులు ఏజెన్సీ ఏరియా ధ్రువీకరణ పత్రం జీరాక్స్ కాపీపై సంతకం చేసి తేవాలి.

## తెలంగాణకు మరో భారీ ప్రాజెక్ట్..

-మొదటి పేజి తరువాయి

ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు అమరరాజా గ్రూప్ ప్రకటించింది. తాజాగా తెలంగాణలో భారీ మొత్తంలో పెట్టుబడులు పెట్టేందుకు క్యాపిటల్యాండ్ ముందుకు వచ్చింది. ఐటీ కారిడార్‌లో రూ. 6,200 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు క్యాపిటాల్యాండ్ ప్రకటించింది. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వంతో క్యాపిటాల్యాండ్ ఒప్పందం కుదుర్చుకుంది. ఈ కార్యక్రమంలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్, ఐటీ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేశ్ రంజన్, క్యాపిటల్యాండ్ ఇండియా ట్రస్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సంజీవ్ దాస్ గుప్తా, రియల్ అసెట్స్ సీఈవో పాట్రిక్ బూకాక్ పాల్గొన్నారు. రూ.6,200 కోట్ల రూపాయల పెట్టుబడితో ఒక డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయడంతో పాటు నగరంలోని ఐటీ కారిడార్‌లో ఉన్న తన కార్యకలాపాలను మరింత విస్తరించనున్నట్లు క్యాపిటల్యాండ్ తెలిపింది. రూ. 1,200 కోట్ల పెట్టుబడితో హైదరాబాద్ మాదాపూర్‌లోని సీఎల్ఐఎన్‌టీ ఇంటర్నేషనల్ టెక్ పార్ లో క్యాపిటల్యాండ్ ఇండియా ట్రస్ట్ ఈ డేటా సెంటర్ ఏర్పాటు చేస్తుంది. 2,50,000 చదరపు అడుగుల విస్తీర్ణం, 36 మెగావాట్ల విద్యుత్ సామర్థ్యం కలిగి ఉండే ఈ ఐటీపీహెచ్ డేటా సెంటర్‌ను 5 సంవత్సరాల తరువాత పూర్తిస్థాయిలో అందుబాటులోకి రానుంది. ప్రస్తుతం హైదరాబాద్ నగరంలో తమకున్న సుమారు 6 మిలియన్ చదరపు అడుగుల ఆఫీస్ విస్తీర్ణాన్ని రెట్టింపు చేసేందుకు రానున్న ఐదు సంవత్సరాలలో మరో రూ. 5 వేల కోట్ల పెట్టుబడి పెట్టనున్నట్లు కంపెనీ తెలిపింది. మొత్తంగా రూ.6200 కోట్ల పెట్టుబడిని పెట్టనున్నట్లు కంపెనీ తన ప్రణాళికను వెల్లడించింది.

## నేడు జగిత్యాలకు సీఎం కేసీఆర్

-మొదటి పేజి తరువాయి

అనుబంధ హాస్పిటల్‌కు భూమి పూజ చేయనున్నారు. భోజన విరామం అనంతరం మధ్యాహ్నం 2.30 గంటలకు జగిత్యాల అర్బన్ మండలంలోని మోతె గ్రామ శివారులో నిర్వహించే భారీ బహిరంగ సభలో కేసీఆర్ పాల్గొని ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారు. సీఎం పర్యటన నేపథ్యంలో అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. జిల్లా కలెక్టరేట్‌ను అందంగా అలంకరించారు. బహిరంగ సభా స్థలి వద్ద బారికేడ్లు, డయాస్‌ను ఏర్పాటు చేశారు.మరోవైపు జగిత్యాల జిల్లా కేంద్రం గులాబీ వర్ణంలోకి మారిపోయింది. ఎటు చూసినా సీఎం కేసీఆర్‌ను ఆహ్వానిస్తూ పెద్ద ఫ్లెక్సీలు, కటౌట్లను ఏర్పాటు చేశారు. మంత్రి కొప్పుల ఈశ్వర్ నాలుగు రోజులుగా జగిత్యాలలోనే మకాం వేసి అన్ని ఏర్పాట్లు స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు, నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఇప్పటికే పలుమార్లు వచ్చి ప్రజాప్రతినిధులకు మార్గనిర్దేశనం చేశారు.

## 'ముందస్తు' వ్యూహాలకు పదును పెడుతున్న బీజేపీ

హైదరాబాద్ : స్టేట్ బీజేపీలో ఎలక్షన్ హడావిడి కనిపిస్తోంది. సీఎం కేసీఆర్ త్వరలో అసెంబ్లీని రద్దు చేసి ముందస్తు ఎన్నికలకు వెళ్లే అవకాశం ఉన్నట్లు చర్చ జరగుతోంది. బీజేపీ రాష్ట్ర నాయకత్వం అందుకు అనుగుణంగా తమ వ్యూహాలకు పదునుపెడుతోంది. ఎన్నికలు ఎప్పుడు వచ్చిన సిద్దమేనంటోంది. వరుసగా జిల్లా ముఖ్యనేతలతో సమావేశమవుతూ కేడర్ ను సన్నద్ధం చేస్తోంది. రాష్ట్ర బీజేపీలో ఎన్నికల మూడ్ కనిపిస్తోంది. జిల్లాల ముఖ్య నేతలతో వరుస సమావేశాలు నిర్వహిస్తున్నది పార్టీ. ముందుగా ఉత్తర తెలంగాణ జిల్లా నాయకత్వంతో వరుసగా సమావేశం అవుతున్నారు బీజేపీ స్టేట్ చీఫ్ బండి సంజయ్. నిర్మల్, మంచిర్యాల జిల్లాల ముఖ్యనేతలతో ఇప్పటికే సమావేశం అవ్వగా, మంగళవారం నిజామాబాద్, బుధవారం ఆసిఫాబాద్ , కామారెడ్డి జిల్లాల ముఖ్యనేతలతో సమావేశం కానున్నారు. నియోజకర్గాల వారిగా పార్టీ పరిస్థితి, సంస్థాగత నిర్మాణం,పోలింగ్ బూత్ కమిటీల ఏర్పాటు,పార్టీ బలోపేతానికి చేపడుతున్న కార్యక్రమాలపై ఆయా జిల్లాల ముఖ్యనేతలతో చర్చిస్తున్నారు బండి సంజయ్. ఓ వైపు పాదయాత్ర చేస్తూనే మరో వైపు జిల్లా నేతలతో రాత్రి సమయాల్లో సమావేశం అవుతున్నారు. పాదయాత్ర ముగియగానే బస్సు యాత్రకు రెడీ అవుతున్నారు సంజయ్. మరోవైపు కిషన్ రెడ్డి కూడా హైదరాబాద్ లో పాదయాత్ర చేస్తూ ప్రజల్లోకి వెళ్తున్నారు. ఇంకోవైపు లక్ష్మణ్,డీకే అరుణ, వివేక్ వెంకటస్వామి, ఎంపీ అర్వింద్, ఎమ్మెల్యేలు ఈటల, రఘునందన్ రావు కేసీఆర్ వైఫల్యాలపై ప్రజల్లోకి వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే కేసీఆర్ వైఫల్యాలపై ఎంపీ అర్వింద్ నేతృత్వంలోని పార్టీ నియమించిన కమిటీ ఇప్పటికే ఓ రిపోర్ట్ ను రెడీ చేసింది.ఈ రిపోర్ట్ ప్రకారమే కేసీఆర్ వైఫల్యాలను ఎన్నికల్లో ఎండగడుతామంటోంది బీజేపీ. ఇక ముందస్తు ఎన్నికలొస్తే పాదయాత్ర పరిస్థితి ఏంటనే అంశంపైనా పార్టీ నాయకత్వం కసరత్తు చేస్తోంది. ఒకవేళ అసెంబ్లీని రద్దు చేసి ముందస్తు ఎన్నికలకు




వెళితే... పాదయాత్రకు సమయం సరిపోయే అవకాశం లేనందున... పాదయాత్రకు బదులుగా బస్సు యాత్ర చేపట్టే అంశంపై సీరియస్ గా ఫోకస్ పెట్టారు సంజయ్. జనవరిలో బస్సు యాత్రను చేపట్టాలని ప్లాన్ చేస్తున్నారు. పాదయాత్రలో కవర్ అయినా అసెంబ్లీ సమావేశాలు మినహా మిగతా అసెంబ్లీ నియోజకవర్గాలను బస్సు యాత్రలో కవర్ చేసేలా కార్యచరణ రుపొందించారు.బండి సంజయ్ బైంసా నుంచి కరీంనగర్ వరకు చేపట్టిన ఐదో విడత పాదయాత్ర ఈ నెల 16న కరీంగనర్ లో ముగుస్తుంది.ఈ ముగింపు సభకు బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపి నడ్డా హాజరుకానున్నారు. ఇప్పటికే రాష్ట్ర పార్టీ నడ్డా అపాయింట్ మెంట్ కోరింది.నడ్డా రాష్ట్ర పర్యటన కూడా ఖరారు అయినట్లుగా బీజేపీ వర్గాలు తెలిపాయి. ఐటి,ఈడి, సిబిఐ దాడులతో పాటు కేసీఆర్ ముందస్తు ఎన్నికలకు వెళ్తారనే రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతున్న టైంలో జేపి నడ్డా రాష్ట్రానికి వస్తున్నారు.ఈ టైంలో పాదయాత్ర ముగింపు సభలో రాష్ట్ర రాజకీయ అంశాలపై నడ్డా ఏం మాట్లాడబోతున్నారనే దానిపై ఆసక్తి నెలకొంది. ముందస్తు ఎన్నికలు ఉంటామో లేదో కానీ బీజేపీ నేతలు మాత్రం బిజీబిజీ అయ్యారు.ఎన్నికలు ఎప్పుడు వచ్చిన సిద్దమేనని...అధికార పార్టీకి ఆల్టర్ నేటివ్ తామే అంటున్నారు.

## రేవంత్ రెడ్డి కలెక్టరేట్ ముట్టడి ఉద్రిక్తం..

**హైదరాబాద్** : ప్రజలు అన్యా యాన్ని సహిస్తూ ఎంతో కాలం ఉండలేరని టీపీసీసీ అధ్యక్షుడు రే వంత్ రెడ్డి అన్నారు. అన్యాయం జరిగితే వారిలో ఆగ్రహం కట్టలు తెంచుకుం టుందని ఆయన చెప్పారు. రాష్ట్రంలో ధరణి యాప్ చేస్తున్న అరాచకాలకు విసిగి వేసారిన ప్రజలు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపుతో కదం తొక్కారని... అన్ని జిల్లాల కలెక్టరేట్ల ముందు రణ నినాదం చేశారని అన్నారు. ఇందులో భాగంగానే వికారాబాద్ కలెక్టరేట్ ముందు తనతో కలిసి జనాలు పోరాటానికి పోటెత్తిన దృశ్యం ఇదని ఒక వీడియోను ట్విట్టర్ లో షేర్ చేశారు. ఈ వీడియోలో రేవంత్ తో పాటు భారీ సంఖ్యలో జనాలు కలెక్టరేట్ లోకి వచ్చేందుకు యత్నిస్తున్న దృశ్యాలు ఉన్నాయి. పీసీసీ పిలుపు మేరకు ధరణిపై దండోరా మోగించిన ప్రతి కాంగ్రెస్ నాయకుడు, కార్యకర్తకు అభినందనలు తెలుపుతున్నానని ఈ సందర్భంగా ఆయన అన్నారు. సమస్యలపై ఇదే ఉత్సాహంతో ఇకపై కూడా పోరాడాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్..

**(హెచ్ బి కాలనీ/శుభ తెలంగాణ)** బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ వార్డు కార్యాలయంలో వారి చిత్ర పటానికి మరియు రాజీవ్ నగర్ కాలనీలోనీ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి. అనంతరం ప్రభుదాస్ మాట్లాడుతూ సామాజిక న్యాయం కోసం జరిగే సమరశీల పోరాటాలపై చెరగని ముద్రవేసిన మహానీయుడు బి.ఆర్.అంబేద్కర్. ఈ దేశ సామాజిక వ్యవస్థ ఆధారంగా నిరుపమాన అధ్యయనంతో జాతీయోద్యమ ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించే రాజ్యాంగాన్ని అందించాడు. అంబేద్కర్ సేవలు, ఆలోచనలు మానవ మర్యాద కోసం, అంతరాల్లేని సమాజం కోసం, దోపిడీ పీడనలు లేని వ్యవస్థ కోసం నిర్విరామ కృషి చేశారని అన్నారు. రాష్ట్రాల పునర్ వ్యవస్థీకరణపై అంబేద్కర్ అభిప్రాయాలు, ఏర్పాటుచేసిన ప్రకరణ 3 తెలంగాణ రాష్ట్ర పోరాటానికి తాత్విక సమర్థనను ఇచ్చాయని, రాష్ట్ర సాధనలో ఆయన భాగమయ్యారని అన్నారు. ఆయన దేశ ప్రజలందరికీ ఆదర్శం అని,ఆయన



ఆశయాల సాధించే దిశగా అడుగులు వేస్తూ ముందుకు వెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఉల్లేం బాలరాజు, అలీముద్దిన్, ఇంజా మల్లేశ్, యాదగిరి, బాలరాజు, సూర్య ప్రకాష్, కుమార్, నవీన్ గౌడ్, కుమార్, మల్లేష్ గౌడ్, శేఖర్ గౌడ్, నిసార్ అహ్మద్ గోరి, సాయికుమార్, జ్యోతి, క్రిస్టఫర్, వెంకన్న, కత్తుల రాజు కుమార్, కొయ్యడ జయపాల్, బాలనరసింహ, వసంతరావు, కిరణ్, దండెం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కు నివాళులు అర్పించిన బిఎస్పి నాయకులు జాంభవ్...

**(దేవరకొండ/శుభ తెలంగాణ)**
**బహుజన సమాజ్ పార్టీ దేవరకొండ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 67వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు జాంభవ్ నియోజకవర్గ రామావత్ రమేష్ నాయక్ పాల్గొని నివాళి అర్పించారు.ఈ కార్యక్రమం లో డా రాజారావు,ఎర్ర యాదయ్య సహాని లలిత సత్యనారాయణ,రాజు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.**



## కంటి వెలుగు కార్యక్రమంపై జిల్లా కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్, అధికారులతో వీడియో సమావేశంలో
# దిశా నిర్దేశం చేసిన మంత్రి తన్నీరు హరీష్ రావు

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రణాళికాబద్ధంగా కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించాలని రాష్ట్ర ఆర్థిక, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు తెలిపారు మంగళవారం జగిత్యాల కలెక్టరేట్ నుండి రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు వైద్య శాఖ కమిషనర్ శ్వేత, హెల్త్ డైరెక్టర్ శ్రీనివాస్, వైద్య శాఖ కార్యదర్శి సయ్యద్ అలి ముర్తుజా రిజ్వి తో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం నిర్వహించి రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమంపై దిశా నిర్దేశం చేశారు. జిల్లా సమీకృత కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్ అదనపు కలెక్టర్ ఎస్ మోహన్ రావు తో కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రజల కంటి సమస్యలు తొలగించుటకు ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు కార్యక్రమం చేపట్టారని, రెండవ విడత కార్యక్రమం 2023 జనవరి 18 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా సమర్థవంతంగా నిర్వహించుటకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సూచించారు. జిల్లాలో గ్రామాలు,మున్సిపల్ వార్డుల వారీగా కంటి వెలుగు శిబిరాల షెడ్యూల్ ను పంచాయతీ అధికారులు, మున్సిపల్ కమిషనర్ లు , వైద్య శాఖ అధికారులు సమన్వయంతో తయారు చేయాలని మంత్రి ఆదేశించారు.

జిల్లాలో ఉన్న జనాభాకు అనుగుణంగా అవసరమైన మేర బృందాలను సన్నద్ధం చేసుకోవాలని, గతంలో 827 బృందాలు కంటి వెలుగులో పని చేయగా, ఇప్పుడు ఆ సంఖ్యను 1500కు పెంచినట్లు పేర్కొన్నారు. ప్రతి టీమ్ లో ఒక డాక్టర్, అప్తోమెట్రిస్ట్, 3 ఆశాలు,2 ఏ.ఎన్.ఎం.లు, 1 డాటా ఎంట్రీ ఆపరేటర్, 2 సిహెచ్ఓలు ఉండే విధంగా చూసుకోవాలని సూచించారు జిల్లాలో బృందాలకు వసతి సౌకర్యం ఏర్పాట్లను కల్పించడం జరుగుతుందని, ప్రతి రోజూ ఉదయం 9 గంటలకు గ్రామాల్లో వార్డుల్లో శిబిరాలు ప్రారంభించాలని మంత్రి సూచించారు రాష్ట్ర వ్యాప్తంగా కంటి వెలుగు శిబిరాల నిర్వహణకు అవసరమైన సామాగ్రిని,రిడింగ్ కళ్ళద్దాలను జిల్లాలకు పంపుతామని, వాటిని పి.హెచ్.సి ద్వారా బృందాలకు పంపిణీ చేయాలని మంత్రి సూచించారు. పరీక్షల అనంతరం రీడింగ్ కళ్ళద్దాలు అదే రోజు, డిస్టెన్స్ స్పెసిఫిక్ కళ్ళద్దాలు నెల రోజుల్లో ప్రజలకు అందజేస్తామని మంత్రి అన్నారు. డిస్టెన్స్, స్పెసిఫిక్ కళ్ళద్దాల పై బార్ కోడ్ ఏర్పాటు చేసి, సదరు వ్యక్తులకు ఆశాలు ద్వారా అందజేయాలని సూచించారు జిల్లాలో ఆప్తామాలజిస్టుల నియామకాలను త్వరగా పూర్తి చేసి , జాబితా అందజేస్తే సరోజినీ కంటి ఆసుపత్రి, ఎల్.బీ ప్రసాద్ ల్యాబ్ లో శిక్షణ అందజేయడం జరుగుతుందని, వైద్య బృందాలకు అవసరమైన డాటా ఎంట్రీ ఆపరేటర్ నియామకం సైతం చేపట్టి , వారికి జిల్లా స్థాయిలో అవసరమైన శిక్షణ అందించాలని మంత్రి సూచించారు. కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం వలన సాధారణ వైద్య సేవలకు అంతరాయం కలుగకుండా చూడాలని తెలిపారు. రాష్ట్రంలో నూతనంగా 959 డాక్టర్ల నియామకం వారంలో పూర్తవుతుందని, వీరికి అదనంగా ఆర్.బి.ఎస్.కె వైద్యులను, ఆయూష్ వైద్యులను వినియోగించుకోవాలని మంత్రి సూచించారు కంటి వెలుగు శిబిరాల్లో ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని, గ్రామాల్లో, వార్డులో ప్రజలంతా కంటి వెలుగు శిబిరాలను వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు జిల్లా స్థాయిలో షెడ్యూల్, మైక్రో ప్లానింగ్ పూర్తి చేసిన తరువాత, ఎమ్మెల్యేలు, జడ్పీ చైర్మన్, మున్సిపల్ చైర్మన్ లు, ఇతర ప్రజాప్రతినిధుల, అధికారులతో జిల్లా మంత్రి అధ్యక్షతన జిల్లా స్థాయి సమావేశం నిర్వహించాలని మంత్రి హరీష్ రావు ఆదేశించారు జిల్లాలో 5% అదనంగా కంటి వెలుగు బృందాలను సిద్దం చేసుకోవాలని, అవసరమైన సమయంలోప్రత్యామ్నాయ బృందాలు సిద్ధం కావాలని అన్నారు.




**ఏదైనా నిర్మాణాన్ని కూల్చినపుడు ఆ సీ & డి వేస్ట్ ని తీసుకెళ్లడానికి జిహెచ్ఎంసి టోల్ ఫ్రీ ద్వారా తెలియజేసే సౌకర్యాన్ని కల్పించింది. ఇట్టి అవకాశాన్ని భవన నిర్మాణదారులు వినియోగించుకోవాలని కోరనైనది. టోల్ ఫ్రీ నెంబర్ మరియు ఇతర వివరాలు పైన చూపించిన పోస్టర్ లో గలవు,డిప్యూటీ కమిషనర్ కాప్రా సర్కిల్ జిహెచ్ఎంసి.**

# అసమానతలు లేని సమాజ నిర్మాణమే అంబేద్కర్ లక్ష్యమని దాని సాధనకై అన్ని వర్గాల ప్రజలు ఐక్యమై ఉద్యమించాలి

● కట్కూరిరేవంత్

**వరంగల్ :** అసమానతలు లేని సమాజ నిర్మాణమే అంబేద్కర్ లక్ష్యమని దాని సాధనకై అన్ని వర్గాల ప్రజలు ఐక్యమై ఉద్యమించాలి
కట్కూరిరేవంత్ అన్నారు కడిపికొండ లో కాంగ్రెస్ నాయకుడు కట్కూరిరేవంత్ఆధ్వర్యంలో భారత స్వాతంత్ర సమరయోధుడు. రోజు బాబాసాహెబ్ అంబేద్కర్ 66 వర్ధంతి సందర్భంగా కడి పికొండలో 75 సంవత్సరాల రాజ్యాంగ నిర్మాత దళిత బలహీన వర్గాల ఆశాజ్యోతి మహానేత భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు నర్మేట వెంకటరమ ణగౌడ్ కట్కూరి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి ఆ మహనీ యుడికి నివాళులు అర్పించారు స్వా తంత్ర్య ఫలాలు సామాన్య పేదలకు అందలేదనిబడా బూర్జువా పెట్టు బడిదారులకు కార్పొరేట్ పారిశ్రామి కవేత్తలకు స్వాతంత్ర ఫలాలు అం దాయని పేర్కొన్నారు కులం పేరుతో దళితులు అణగారిన వర్గాల పైన దాడులు, అంటరానిత నం ఇంకా కొనసాగుతూనే ఉన్నా యన్నారు భారత రాజ్యాంగానికి ప్రమాదం ఏర్పడిందని దాన్ని కాపా డు కోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందన్నారు ప్రభుత్వరంగ సంస్థల ను ప్రైవేటుపరం చేయడం తో రిజ ర్వేషన్ల ఉపయోగం లేకుం డా పో తుందని, ప్రైవేటు రంగ సం స్థలలో రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు అణగారిన వర్గాల అభ్యున్న తి కోసం రిజర్వేషన్లను కల్పిస్తే ఆ రిజర్వేషన్లను తొలగించే పనిని నేటి ప్రభుత్వాలు చేస్తున్నా యన్నారు ప్రభుత్వ విధానాలపై ఉద్యమించాలని అసమానతలు లేని సమాజ నిర్మాణమే అంబేద్కర్ లక్ష్యమ ని దాని సాధనకై ఉద్యమిం చాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్య క్రమంలో గంగుల శ్రీనివాస్ రెడ్డి సట్ల సదానందం గౌడ్ బస్కే ప్రణయ్ రాము కోటికాంగ్రెస్ కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## గాదరి మారయ్య గారి ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న ప్రవీణ్ కందుకూరి(PK )



**సూర్యాపేట జిల్లా,** తుంగతుర్తి శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ గారి తండ్రిగారైన గాదరి మారయ్య గారి ప్రథమ వర్ధంతి సంతాప కార్యక్రమంలో పాల్గొన్న టిఆర్ఎస్ పార్టీ సూర్యాపేట జిల్లా యూత్ నాయకులు ప్రవీణ్ కందుకూరి (%ూఖ%)పాల్గొన్నారు. ఈ సందర్భంగా తుంగతుర్తి నియోజకవర్గానికి మరియు ముఖ్యంగా ఉమ్మడి నల్గొండ జిల్లాకు కిషోర్ అన్న గారి రూపంలో డైనమిక్ నాయకుడిని అందించిన, మరియు గొప్ప క్రమశిక్షణ గల నాయకుడిని తయారుచేసిన గొప్ప తండ్రి గాదరి మారయ్య గారు అని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిషోర్ అన్న గారిని మర్యాదపూర్వకంగా కలిసి ప్రగాఢ సానుభూతిని తెలియజేయడం జరిగింది. నల్గొండ పట్టణంలో కిషోర్ అన్న గారి నివాసంలో జరిగిన ఈ సంతాప కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు బుషిపాక ఉదయ్ కుమార్, పల్లీల్ రంజిత్, సంఘెపాక రవి, ఎర్ర గణేష్, %వీణ% అన్వర్ పాషా, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## దళిత జీవితాల్లో వెలుగును నింపిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ :-

● టిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు కందుకూరు లక్ష్మయ్య

**సూర్యాపేట జిల్లా** : తిరిమలగిరి మున్సిపాలిటీ పట్టణ పరిధిలో
మంగళవారం నాడు మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సి, బీసీ మైనార్టీలు ఈ స్థాయిగా ఉన్నారంటే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి ఆశీర్వాదని ఇలా ఉన్నాం అంబేద్కర్ సేవలు మరువలేనిది అని అన్నారు రిజర్వేషన్ వ్యవస్థను తెచ్చింది బిఆర్ అంబేద్కర్ గారు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వచ్చింది చిన్న రాష్ట్రాలను రాజ్యాంగంలో పొందుపరచడం వలన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వచ్చింది రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దళిత బంధు పథకం పెట్టి దళితుల్లో వెలుగు చూపాలని ఆయన చెప్పారు తుంగతుర్తి నియోజకవర్గంలో గాదరి కిషోర్ కుమార్ శాసనసభ్యుడు వారివల్ల తిరుమలగిరి మండల కేంద్రం పైలట్ ప్రాజెక్టు ఏర్పాటు చేసినందుకు వారికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు ఈ సందర్భంగా తెలియజేశారు



# ఘనంగా డాక్టర్ బీంరావ్ అంబేద్కర్ 66 వర్ధంతి



**ఎల్బీనగర్ :** హయత్ నగర్ ఎమ్మార్వో ఆఫీస్ లో గురువారం రోజున ఘనంగా డాక్టర్ బీంరావ్ అంబేద్కర్ 66 వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరికి జైభీమ్ అంబేద్కర్ తనయెక్క ఆలోచనలద్వారా సుదీర్ఘలిఖిత రాజ్యాంగాన్ని రాసి దేశానికి ఒక మార్గాన్ని చూపినవారు అంతేకాకుండ మనము ఇంత సుసంపన్నమైన జీవితాన్ని అనుభవిస్తున్నాము అంటే అయన చేశిన త్యాగం ఇంతా అంత కాదు ఇదేశాన్ని కులం అనేపునాదులమీద నిర్మాణం చేసి ఒకమనిషి ఇభూమిమీద నడిస్తే భూమి మైలపడుతుందని చెరువులో నీళ్ల త్రాగితే అవి అపవిత్రం ఐనవని వాటిని ఆవుముత్రంతో పవిత్రం చేయవచ్చనే ఒక దుర్మార్గమైన సంస్కృతిని ఏర్పాటుచేసి ఒకమనిషిని మనిషిగా చూడలేని సామాజిక నిచ్చెనమెట్ల వ్యవస్థతోకూడిన సమాజంతో పోరాటం చేసి మనజీవితాలకే కాకుండా రాబోయే తరతరాలకు నిర్దిష్టమైన మార్గాన్ని ఏర్పాటు చేశిన మహనీయుడు అంబేద్కర్ గారు రాజ్యాంగంద్వారా ఇదేశంలో మనుషులకే కాదు చెట్లకు మూగజీవాలకు సహితం రక్షణ కల్పించారు ఇలా ఆయన గురించి ఎంత చెప్పిన తక్కువే అనవొచ్చు అయన మనకోసం తన సర్వస్వం త్యాగం చేశారు అయన త్యాగ ఫలితమే మనం అనుభవిస్తున్న జీవితాలు
అయన రాసిన రాజ్యాంగం ద్వారా ప్రతిఫలాలు అనుభవిస్తూ అయనను పూర్తిగా గుర్తించడం లేదు కొంత సమాజం దానికిగల కారణం కులం మరియి మనుషుల మధ్య వ్యత్యాస బేధాలతో కూడిన సమాజం
ఒకవిధంగా చెప్పాలంటే అంబేద్కర్ గారే లేకుంటే ఈసమాజంలో మనం ఎలావుండేవారిమో ఆలోచించండి మనజీవితాలు ఇంతవెలుగుమయంగా ప్రకాశవంతంగా ఉండటానికి కారణమైన అయనను స్మరించుకుంటూ ఆయనకిదే గణ నివాళి అని తెలిపారు.. ఈ కార్యక్రమంలో డిటి శంషుద్దీన్, ఆర్ఐ లు నరసింహ యాదవ్, వెంకట ప్రసాద్ శర్మ, జూనియర్ అసిస్టెంట్లు మాధవి, రామలింగారెడ్డి, వీఆర్ఏలు రంజిత్ కుమార్, ఆంజనేయులు, రమేష్, మల్లేష్, సుధాకర్, పి వెంకటేష్, కే వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రాయికోడ్ మండల విలేకరులు

సంగారెడ్డి జిల్లా మండలకేంద్రమైన రాయికోడ్ లోని మార్కెట్ యార్డులో మంగళవారం నిర్వహించిన ఎమ్మెల్యే చంటిక్రాంతికిరణ్ పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకుని
ఈ వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే చంటిక్రాంతికిరణ్ ను రాయికోడ్ మండల విలేకరులు,జర్నలిస్టులు కలిసి శాలువలతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



# ప్రపంచ మృతిక (నేల) దినోత్సవం

● మండల వ్యవసాయ అధికారి పి యాదగిరి,గ్రామ సర్పంచ్ గౌరవ ప్రభాకర్



కందుకూరు మండలం గుమ్మలవెల్లి గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ మృత్తిక (నేల) దినోత్సవం కార్యక్రమంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఎరువు పంటలు పి ఎస్ బి వాడకం ఎరువుల యజమాన్యము పంట అవశేషాలు శేఖర విధివిధానాన్ని మండల వ్యవసాయ అధికారి పి యాదగిరి తెలిపారు. ప్రతి రైతు వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు పాటించే అధిక దిగుబడులు సాధించాలని గ్రామ సర్పంచ్ గౌరవ ప్రభాకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి యాదగిరి, మండల రైతు బంధు కోఆర్డినేటర్ కృష్ణ భూపాల్ రెడ్డి, గ్రామ సర్పంచ్ గౌర ప్రభాకర్, ఏఈఓ అర్చన, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులపై చేసిన ఆరోపణలో వాస్తవం లేదు



**ఇబ్రహీంపట్నం** :వెంచర్ యజమానులతో అధికారులు కుమ్మక్కై తమ భూమి కాజేస్తున్నారంటూ ఓ మహిళ జిల్లా కలెక్టరేట్లో ఆత్మహత్య హత్నంకి పాల్పడిన సంఘటనలో అధికారులపై ఆరోపణల్లో నిజం లేదని ఆర్డిఓ వేంకటాచారి వివరణ ఇచ్చారు. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ మండలం కావాడిపల్లి గ్రామ రెవెన్యూ పరిధి లోని 67 సర్వే నంబర్ 1.35 ఎకరాల భూవివాదం పై ఆర్డివో వెంకటా చారి, ఎమ్మార్వో అనిత రెడ్డిలు మంగళవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైకోర్టు ఆదేశాల మేరకే స్థానిక అధికారులు నడుచుకున్నారని వివరించారు. అధికారులు,ప్రైవేటు వెంచర్ యజమానులకు ఒప్పందాలు జరిగాయి అంటూ ఆరోపణలు చేయడం అవాస్తవం అన్నారు. రెవెన్యూ అధికారులు తమ విధులను సక్రమంగా నిర్వర్తించారని తెలిపారు.

# మారయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన నాయకులు



నల్లగొండ పట్టణంలో తుంగతుర్తి శాసనసభ్యులు డా.గాదరి కిశోర్ కుమార్ తండ్రి స్వర్గీయ గాదరి మారయ్య ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన జిల్లా రైతు బంధు సమితి కో ఆర్డినేటర్ ఎస్ ఏ రజాక్ మరియు ఎంపీపీ గుడ్ల ఉపేంద్ర వెంకన్న, జడ్పిటిసి సురంభ/వీరన్న, మార్కెట్ కమిటీ వైస్ చెర్మన్ కోడి శ్రీను,వైస్ ఎంపీపీ శ్రీరామ్ రెడ్డి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి,వివిధ గ్రామ సర్పంచ్లు, ఎంపీటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు , టిఆర్ఎస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు...

● భారతరత్న డా. బి. ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు నిర్వహించిన టిఆర్ఎస్ నాయకులు...

ఆర్థికవేత్త, న్యాయ కోవిదుడు, రాజనీతిజ్ఞుడు, భారత రాజ్యాంగ నిర్మాణంలో కీలక పాత్రధారి, అంటరానితనం, వివక్షలపై అలుపెరుగని పోరు చేసిన భారతరత్న డా. బి. ఆర్ అంబేద్కర్ 66 వర్ధంతి సందర్భంగా బచ్చన్నపేట మండల కేంద్రంలో జిల్లా రైతు బంధు అధ్యక్షులు ఇర్రి రమణ రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..తెలంగాణ రాక ముందు తాగునీరు, విద్యుత్ వంటి అనేక సమస్యలు ఉండేవని, తినేందుకు తిండి కూడా లేక వలస వెళ్లే వారని,ఇప్పుడు వాటన్నిటినీ అధిగమించి తెలంగాణ రాష్ట్రం ఎంతో అభివృద్ధి సాధించిందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో బడుగు, బలహీన వర్గాల వారికోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ముఖ్యంగా దళితులకు దళిత బంధు ప్రవేశపెట్టారని,పేద వర్గాలకు తగినంత న్యాయం చేసేందుకు దళిత బంధుతో పాటు, అన్ని రంగాల్లో వారు ఆర్థికంగా బలపడేందుకు రిజర్వేషన్లు అమలు చేయడమే కాకుండా వారి అభ్యున్నతికి, అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తున్నాదని తెలిపారు.అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షులు బోడిగం చంద్రారెడ్డి, జిల్లా నాయకులు గిరబోయిన అంజయ్య, కృష్ణం రాజు, సర్పంచులు బాల్రెడ్డి,రవీందర్ రెడ్డి, కో ఆప్షన్ నెంబర్ షబ్బీర్, పట్టణ అధ్యక్షులు గంధమల్ల నరేందర్,యూత్ అధ్యక్షులు వడ్డేపల్లి ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా ఎమ్మెల్యే చంటిక్రాంతికిరణ్ జన్మదిన వేడుకలు



సంగారెడ్డి జిల్లా మండలకేంద్రమైన రాయికోడ్ లోని మార్కెట్ యార్డులో మంగళవారం అందోల్ నియోజకవర్గం ఎమ్మెల్యే చంటిక్రాంతికిరణ్ పుట్టినరోజు ను టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు, ఈ వేడుకలకు ఎమ్మెల్యే చంటిక్రాంతికిరణ్ హాజరై కేకును కట్ చేసి తెరాస శ్రేణులకు తినిపించారు, పలువురు నాయకులు, కార్యకర్తలు పూలమాలలు శాలువలతో సన్మానించి ఎమ్మెల్యే కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు,అంతకుముందు జహీరాబాద్ శ్రీబాలాజీ మెడికవర్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరంను నిర్వహించారు,ఈ వైద్య శిబిరానికి వచ్చిన ప్రజలకు వారికున్న వ్యాధుల గురించి తెలుసుకుని డాక్టర్ లు టెస్ట్ లు చేసి, తగిన మందులు ఇచ్చారు,ఈ సందర్భంగా కుస్నూర్ మాజీ సర్పంచ్ దౌలయ్య మరియు వివిధ గ్రామాలకు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యే సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు.

ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మల్లికార్జున పటేల్, ఎంపీపీ మమతా అశోక్, మండల టిఆర్ఎస్ అధ్యక్షులు బసవరాజు పటేల్, ప్రధాన కార్యదర్శి శంకర్, ఆత్మ కమిటీ చైర్మన్ చేవెల్లవిటల్, వరం వైస్ ప్రెసిడెంట్ తుకారం,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారుతి, మండల సర్పంచ్ పురం అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు సంగమేశ్వర పటేల్, వివిధ గ్రామాల ఎంపీటీసీలు,సర్పంచులు, గ్రామాల అధ్యక్షులు, యూత్ అధ్యక్షులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు,

# డా,, బీఆర్ అంబేద్కర్ గారి వర్ధంతి సందర్భంగా భారతదేశం ఆయనను స్మరించుకుంది.





**మహబూబాబాద్** : మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలోని గూడూరు, పోనుగొడు గ్రామంలో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంగా దేశంలో దళితుల ఆర్థిక మరియు సామాజిక సాధికారత కోసం పోరాడిన డాక్టర్ భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా భారతదేశం ప్రతి సంవత్సరం డిసెంబర్ 6న మహాపరినిర్వాణ్ దివస్‌గా పాటిస్తుంది. బాబాసాహెబ్‌గా ప్రేమగా జ్ఞాపకం చేసుకుంటారు, స్వతంత్ర భారత రాజ్యాంగం యొక్క ముసాయిదాను రూపొందించిన డ్రాఫ్టింగ్ కమిటీ లోని ఏడుగురు సభ్యులలో ఆయన కూడా ఉన్నారు అని తెలియజేశారు.

**తహశీల్దార్ కార్యాలయం లో అంబేద్కర్ వర్ధంతి.**

బి. ఆర్. అంబేద్కర్ 66 వ వర్ధంతి సందర్బంగా అయన విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన గూడూరు తహశీల్దార్ అశోక్ కుమార్, ఎంఆర్ ఐ మల్లయ్య, విఆర్ఎ లు కార్యాలయం సిబ్బంది,జిల్లా నాయకులు,మండల నాయకులు,గ్రామాల అధ్యక్షులు,ప్రజా ప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు, వివిధ పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



# హెూమ్ గార్డ్స్ 60వ రైజింగ్ డే వేడుకలు





● జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఘనంగా హెూమ్ గార్డ్స్ 60వ రైజింగ్ డే వేడుకలు


● ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా ఎస్పీ డా.వినీత్.జి ఐపిఎస్

**కొత్తగూడెం** : మంగళవారం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ హేమచంద్రపురం నందు హెూంగార్డ్స్ 60వ రైజింగ్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ డా.వినీత్.జి ఐపిఎస్ పాల్గొన్నారు. ముందుగా జిల్లా ఎస్పీ హెూంగార్డ్స్ ప్లాటూన్ కమాండర్ ద్వారా గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం జిల్లాలోని హెూమ్ గార్డ్స్ నాలుగు ప్లాటూన్స్ గా ఏర్పడి రైజింగ్ డే పరేడ్ ను నిర్వహించడం జరిగింది. పరేడ్ అనంతరం ఎస్పీ పూలతో సుందరంగా తయారుచేసిన వాహనంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ శ్రీనివాసరావు,పరేడ్ కమాండర్ శేషు శ్రీనివాస్ లతో కలిసి ప్లాటూన్స్ ను వీక్షించారు. అనంతరం రైజింగ్ డే ని ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో హెూమ్ గార్డ్స్ సేవలు అభినందనీయమని అన్నారు. పోలీస్ శాఖలో అంతర్భాగమై పనిచేస్తూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్న హెూంగార్డ్స్ ఆఫీసర్స్ అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లాలో ఇటీవల సంభవించిన భారీ వరదల నేపథ్యంలో కూడా నిరంతరం విధులు నిర్వర్తించి ప్రజలకు అండగా ఉన్న హెూంగార్డ్స్ సేవలు ఆమోఘమని అన్నారు. పోలీస్ శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ కూడా తమ ఆరోగ్యాల పట్ల జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అనంతరం హెూంగార్డ్స్ వారి సమస్యలను ఎస్పీ కి తెలియజేసారు. వెంటనే వాటి పరిష్కారానికి చర్యలు చేపడతామని తెలియజేశారు.60వ రైజింగ్ డే సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్ ను హెూమ్ గార్డ్స్ అందరితో కలిసి కట్ చేశారు.అనంతరం జిల్లా వ్యాప్తంగా విధులలో ప్రతిభ కనబరిచిన 54 మంది హెూమ్ గార్డ్స్ కు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ డి.శ్రీనివాసరావు,కొత్తగూడెం డిఎస్పి వెంకటేశ్వర్ బాబు,ఎస్బి ఇన్స్పెక్టర్ స్వామి,హెూమ్ గార్డ్స్ ఆర్ఐ సుధాకర్,వెల్ఫేర్ ఆర్ఐ కామరాజు,ఆర్ఐ ట్రైనింగ్స్ నాగేశ్వరరావు,ఆర్ఐ ఆపరేషన్స్ ప్రసాద్ మరియు ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కు ఘననివాళులు

## ఐటీ మంత్రి కె. తారకరామారావు

**ఎల్బీనగర్** :భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఎల్బీనగర్ నియోజకవర్గం ఎల్బీనగర్ కూడలిలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి మున్సిపల్, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో మంత్రి చామకూర మల్లారెడ్డి, ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, మేయర్ గద్వాల విజయలక్ష్మి, ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు, టిఆర్ఎస్ పార్టీ ఎల్బీనగర్ నియోజకవర్గం ఇంచార్జి ముద్దగౌని రామ్మోహన్ గౌడ్, ఉత్సవ కమిటీ సభ్యులు ఆడాల రమేష్, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.



# 114 వ రోజుకు చేరిన వరద బాధితుల ఆందోళన

● వరద బాధితులకు 437 సర్వేనెంబర్ ప్రభుత్వ భూమిలో ఇండ్లు నిర్మించాలి

● న్యూడెమోక్రసీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి మోరా రవి డిమాండ్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా** : ప్రతి సంవత్సరం వరద ముంపుకు గురవుతున్న గోదావరి వరద బాధితులకు తక్షణమే మెరక ప్రాంతంలో భూమి సేకరించి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి మోరా రవి డిమాండ్ చేశారు. మంగళవారం సందేళ్ల రామాపురం వద్ద 114 వ రోజు గోదావరి వరద బాధితుల ఆందోళన శిబిరాన్ని సందర్శించిన సందర్భంగా మోరా రవి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ వరదల సమయంలో వరద బాధితులకు మెరక ప్రాంతంలో భూమి సేకరించి, డబుల్ బెడ్రూమ్ ఇండ్లు నిర్మించి ఇస్తామని ఇచ్చిన హామీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. నాలుగు నెలలు గడుస్తున్న ఇంతవరకు భూమి సేకరించలేదని అన్నారు. సర్వే నెంబర్ 10, 437లో ప్రభుత్వ భూములను అక్రమంగా ఫారెస్ట్ లో కలుపుకున్నారని, తక్షణమే వాటిని సమగ్రంగా సర్వే నిర్వహించి, బయటికి తీసి, వరద బాధితులకు, సొంత ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలు కేటాయించి, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు కుంజా కృష్ణ, బండ్ల వెంకటేశ్వర్లు, ఏఐకేఎంఎస్ అశ్వాపురం మండలం నాయకులు పావురాల లాలయ్య ఐఎఫ్టియు మణుగూరు ఏరియా కమిటీ అధ్యక్షులు మలికంటి రాము, వైయస్ రెడ్డి, కుంజా భద్రక్క , కీర్తి, జ్యోతి, వరద బాధితుల పోరాట కమిటీ కన్వీనర్ ఆర్ లక్ష్మి, కార్యదర్శి వి జ్యోతి, అనంతలక్ష్మి , ముంతాజ్, జీనత్, టింగు మమత, వర్ష రమాదేవి, మంగీలాల్, బెనియ వసంత, పోడియామి, టింగు నరేష్, వహీద్ పాషా తదితరులు పాల్గొన్నారు.





తిరుమలగిరి మండలం సూర్యాపేట జిల్లా ప్రపంచ మేధావి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 66 వ వర్ధంతి ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కందుకూరు సోమన్న ఆధ్వర్యంలో పూలమాలలు వేసి కొవ్వొత్తులు వెలిగించి ఘనంగా నివాళులర్పించారు

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com